# పరిష్కారం

గోకుల రవీంద్రనాథ్

శ్రీమతి కుదుపుతో మెలుకువ వచ్చింది.

"లేవండి త్వరగా! బండి రైటు టైముకు ఉంటే ఈపాటికి నెల్లూరులో వుండేవాళ్లం" అంటోంది. బద్ధకంగా ఆవలించి టైమ్ చూశాను. ఆరయింది. షట్టర్స్ పైకెత్తి విండో గుండా చూశాను. చలికాలం కావడం మూలాన మంచు యింకా పూర్తిగా విడివడ లేదు. అప్పుడే పైకి వస్తున్న సూర్యుడు తన వేడి కిరణాలతో పొగమంచును కరగించాలని చూస్తున్నాడు. "కావలి" దాటింది హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్. ఎదురు బెర్త్ మీద చూశాను. పాప, బాబు ఇంకా నిద్రపోతున్నారు. ఆ సరికే అందంగా తయారయి ఉన్న శ్రీమతిని చూడగానే నాలో చిలిపి కోరిక తలెత్తింది. గబుక్కున దగ్గరకు తీసుకున్నాను. శ్రీమతి మూతి 'సున్నా'లా చుట్టి "ఏమిటీ సరసాలు పాచిముఖంతోనే" అంది కాస్త కోపంగా. నాకు తెలుసు. శ్రీమతి కోపం దీపావళినాటి చిచ్చుబుడ్డితో సమానం. "లేవండి! ఇంకో గంటలో నెల్లూరొచ్చేస్తుంది" మరోసారి జ్ఞప్తి చేసింది. "ఏమిటో, అప్పుడే నెల్లూరొచ్చేస్తుందంటే బాధగా వుంది. ఫస్ట్‌క్లాసు—'కూపే' లో ప్రయాణం—బయటి మనుషులతో సంబంధం లేకుండా పిల్లలతో, శ్రీమతితో ఒంటరిగా... భగవాన్! చాలు నాకీ జీవితం" అనుకున్నాను మొదటిసారిగా. కాని నా స్వగ్రామమయిన నెల్లూరుకే నేను స్టేషన్ మాష్టరుగా వెళ్తున్నానంటే ఆ ఆనందం, అనుభూతి మాటలకందనిది.

బ్రష్ మీద పేస్టు వేసి నోటికందించింది శ్రీమతి. టవల్ భుజాన వేసుకొని, సోపుతీసుకొని టాయిలెట్ వైపు నడిచాను. నేను తిరిగి వచ్చేసరికి పిల్లలు కూడా నిద్రలేచి ఉన్నారు. ఇద్దరికీ ఫ్లాస్కులోని హార్లిక్స్ వంపి ఇస్తోంది శ్రీమతి. నన్ను చూడగానే "గుడ్ మార్నింగ్ డాడీ!" అంది పాప. "గుడ్ మార్నింగ్ పాపా" అని "గుడ్ మార్నింగ్ టు యూ ఆల్సో బాబూ!" అన్నాను. "గుడ్ మార్నింగ్" అని తిరిగి తన కార్యక్రమంలో పడిపోయాడు వాడు. వాడెప్పుడూ అంతే. అదేమిటో మొదటినుండీ వాడికి నేనంటే పడదు. పగలయితే వాళ్లమ్మ, నేను కలిసి మాట్లాడుకోవటానికే వీలులేదు. రాత్రులు కూడా ఒకోసారి మేమిద్దరం ఒకే మంచం మీద ఉంటే మెలకువ వచ్చినప్పుడు చూసి గట్టిగా ఏడ్చేవాడు. వాడి అల్లరిచూస్తే వాళ్లమ్మకు ఏనుగెక్కినంత ఆనందం.

"ఇదన్యాయం. హార్లిక్స్ విషయంలో నువ్వు పక్షపాతం చూపిస్తున్నావు!" అన్నాను సీరియస్‌గా.

"అదేమిటండీ! ప్రొద్దున్నే మీరూ త్రాగారుగా అధరామృతం?" అన్నట్లుగా చూసి నవ్వింది శ్రీమతి. "పాపా! బాబూ! ముఖం కడుక్కొందురుగాని పదండి" అంది శ్రీమతి తనూ లేస్తూ. పిల్లలు చూడకుండా చిన్నగా గిల్లి, "మీరు వెళ్లి కడుక్కురండి పాపా!" అన్నాను. "నా కందదు! నాకమ్మే కడగాలి" అన్నాడు బాబుగాడు. నాపని నీరుగారిపోయింది. "మగ్గులో నే నందిస్తాను



రారా బాబూ!" అంది పాప. పాప ఎప్పుడూ నా జట్టే. చివరికి ఏమనుకున్నాడో. మౌనంగా అక్క ననుసరించాడు—మొత్తానికి అయిదు నిమిషాల ఏకాంతం చిక్కింది. తిరిగి రాగానే "తలుపు లెందుకేసి ఉన్నాయ్?" అన్నాడు వాడు వచ్చీరాని మాటలతో నన్నుద్దేశించి. చాచి ఒక్కటిద్దామనుకున్నాను. చివరికి శ్రీమతి ఏదో సర్ది చెప్పటంతో తగ్గిపోయాడు నావైపు గుర్రున చూస్తూ.

బిట్రగుంట స్టేషన్‌లో రైలాగింది. అక్కడే కాఫీ టిఫిన్ ముగించాము. బాబుగాడు మాత్రం "నిరాహారదీక్ష" పూనాడు. అర గంటలో నెల్లూరులో ఉంటాం. వరంగల్ నుండి ప్రమోషన్ మీద స్టేషన్ మాస్టరుగా నెల్లూరు వేశారు నన్ను. సాధారణంగా ఇంత చిన్న వయసులో ప్రమోషన్ రావడం అరుదు. పెళ్లయిన నాటినుండీ ఒక్కోమెట్టు పైకి ఎక్కుతున్న నన్ను చూసి అంతా 'బిడ్డొచ్చిన వేళ' అంటూ మొదలుపెట్టారు ఆ మాట విన్నప్పుడల్లా మా శ్రీమతి ముఖం నూనెలో వేసిన పూరీలా ఇంతెత్తున ఉబ్బుతుంది.

నెల్లూరు వచ్చేసింది. మా అత్తగారి ఊరూ అదే కావడంతో అంతా కలిసి లటిపి మోపెడైందని మా వాళ్ళు, 'దాని' తరఫు వాళ్ళు చాలామందే వచ్చారు స్టేషన్‌కు. ఇకపోతే మా అసిస్టెంట్లు, పోర్టర్లు, కూలీలు అంతా చాలామంది ఉన్నారు నాకోసం ఎదురుచూస్తూ. స్టాఫంతా నాకు పరిచితులే.

# పరిష్కారం

కుశలప్రశ్నలన్నీ అయ్యాక "నమస్కారం బాబూ!" అన్నమాట వినిపించి వెనుదిరిగి చూశాను చిరిగిన పోర్టరుదుస్తుల్లో, పెరిగిన గడ్డంతో కంట్లో ఏర్పడ్డ "పువ్వు"తో దాదాపు వికారస్థితిలో ఉన్న వ్యక్తి కనిపించాడు రెండు చేతులూ జోడించి.

"నమస్కారం" అన్నాను అప్రయత్నంగానే. అతన్ని ఎక్కడో చూసిన గుర్తు..అతని శరీరంలో వయసు తెచ్చినమార్పు జ్ఞాపకాల నీలినీడలు సోకనీయడంలేదు. "నీ పేరు..." అన్నాను అర్థోక్తిగా. మా అసిస్టెంట్ శ్రీమన్నారాయణ అందుకున్నాడు "వీడిపేరు రాజయ్య..." అంతే ... తర్వాతి మాటలు నాకు వినిపించలేదు. నేనిన్నాళ్ళూ ఎదురుచూస్తున్న అగ్నిపర్వతం లాంటి నిజం బ్రద్దలయింది. ఆ లావాలో ఎక్కడ కొట్టుకుపోతానో అనిపించింది. నాముఖాన అప్పటి కప్పుడే వర్షంలో తడిసినంత ముద్దగా చెమట పట్టేసింది. అందరిదగ్గరా "శహభాష్, గట్టివాడు, టైగర్" వంటి బిరుదులు పొందిన నేను-నాలో ఏమిటి ఈ పిరికితనం ? నా ముఖంలో రంగులు మారి ఉంటాయి. ఆ మార్పును ఎవరన్నా పసిగట్టారేమోనని చూట్టూ చూశాను. ఎవరిపనుల్లో వారున్నారు. కనవాళ్ళను చూసుకున్న ఆనందంలో శ్రీమతి తృప్తిగా ఉన్నది. ఎడమ పక్క సందర్లో సన్నగా నొప్పి మొదలయ్యింది. తర్వాత అందరం బయలుదేరడం, సామాన్లంతా జట్కాలో పెట్టడం, అందరమూ జట్కాల్లో ఎక్కడం, జట్కాలు కదలడం యాంత్రికంగా జరిగిపోయాయి. జట్కాలో ప్రయాణిస్తున్నంతసేపూ నాకు తెలియని బలహీనత. భయం నాగుండెల్లో తాండవిస్తూనే ఉన్నాయ్ బూని (బజ్జగా చిరిగట్లు, ప్రపంచమంతా గిర్రున తిరుగుతున్నట్లుగా ఉంది.

ఇంటికి వచ్చాగానే వేడి నీళ్ళు రెడీగా ఉన్నాయ్. స్నానం చేయించింది శ్రీమతి కేకేసాను. మేడమీద పడక ఏర్పాటు చేసింది శ్రీమతి పరుపుమీద మేను వాల్చాను. గుండెల్లో నొప్పి కాస్త తగ్గింది కానీ దడ యింకా పూర్తిగా తగ్గలేదు పైన ఫేను గిర్రున తిరుగుతోంది శబ్దం చేస్తూ. అలాగే కన్నా పెద్ద పోటుతో నడుంలో నొప్పి మొదలయింది ఫానుకన్నా వేగంగ జ్ఞాపకాలు మస్తిష్కంలో తిరుగుతున్నాయి. రాజయ్య!... రాజయ్య!... రాజయ్య! రాక్షసుడంత ఆకారంలో రాజయ్య నా ఎదురుగా నిలబడ్డాడు. వద్దనుకుంటూనే గతం తవ్విన జ్ఞాపకాలలోకి జారిపోయాను.

అవి నేను ఉద్యోగంలో ప్రవేశించిన తొలి రోజులు......

నన్ను రిలీవింగ్ అసిస్టెంట్ స్టేషన్ మాష్టరుగా నంద్యాల వేశారు. క్రొత్త ఉద్యోగం. క్రొత్త మనుషులు, క్రొత్త ఊరు అంతా క్రొత్తే. ఉడుకు రక్తం ఏమో తల బిరుసుగా ప్రవర్తించేవాణ్ణి. ఎవరన్నా లెక్కచేసేవాణ్ణి కాదు. నా యీ పద్ధతులు గమనించి చాలామంది తలకోవిధంగా నా గురించి చిలవలు, పలవలు చేర్చి నన్నో "పొగరుబోతు, తాగుబోతు. తిరుగుబోతు"గా మా బాస్ — స్టేషన్ మాష్టరుకు చెప్పేవారు. నిజానికి చివరి రెండు బిరుదులూ నా విషయంలో నిజంకాదు. ఎలగా, బలంగా కన్పించే నేను అలాంటివాడినంటే మా బాస్ నమ్మేవారు కాదు. చివరికి నమ్మి, నన్ను తన పరిధిలో ఉంచుకోవాలని ప్రయత్నించడం చాలా తీవ్రంగానే ప్రారంభించారు - ఎంత నొక్కిపెట్టాలని ప్రయత్నిస్తే అంతగా బయటపడాలని చూస్తుంది. అదే నా విషయంలోనూ జరిగింది. ఫలితం [illegible]


దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా.దేవర, ఫోన్:551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17



గృహిణులకు శుభవార్త!

**కరెంటు కవ్వం**

5 నిముషములలో వెన్న తయారు
నెలకు 5 పైసలు కరెంటు ఖర్చు
*ధర రు. 250 మాత్రం*

తయారీ దారులు :
**సోనో విజన్,**
ఏలూరురోడ్, విజయవాడ-2.






**అమృతాంజనం**

**తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది**

తలనొప్పి, వణ్ణునొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, జలుబులు—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది. అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.

**అమృతాంజన్ లిమిటెడ్**
AM/7571

ఆ తగూ ఫలితంగా నన్ను "కొండాపురం రోడ్డు" స్టేషన్‌కు వేశారు. నేను రిలీవింగ్ కాబట్టి నంద్యాల జ్యాంక్షన్ డిక్షన్ క్రింద ఉన్న స్టేషన్‌లలో ఏ స్టేషన్‌కు వేసినా వెళ్ళాలి. "కొండాపురం రోడ్" నంద్యాలకు పన్నెండు కిలోమీటర్ల దూరంలో నంద్యాల జ్యాంక్షన్ డిక్షన్ క్రిందే వుంది.

"ఇంత కంటే నన్నేంచేస్తారులే" అని బయల్దేరాను. పైగా అది టి. ఏ. వచ్చే స్టేషను. మూటా ముల్లె సర్దుతున్న నన్ను చూసి "హాయిగా ఉన్న ఊళ్ళో నాచేత వండి పెడుతూ పనుండక గీరిదేశం పొయ్యేకాలంరా నాయనా!" అంది మా బామ్మ బుగ్గలు నొక్కుకుంటూ—

"నీకు తెలియదులే ఊర్కో" అనిచిన్న కసురులో ఆమె నోరు మూశాను.

అందరూ ప్రయాణమే అయినా ఒకరిద్దరు మంచిమిత్రులు రేకపోలేదు. "కొండాపురం రోడ్ అడవి స్టేషను. పైగా దయ్యాలు, గజ్జెలా తిరుగుతుంటారు అంతా దొంగలు, పాములు పాములకొండ..." యిలాంటివేని వారిమాటలు. వారిమాటలు వింటుంటే కాశీమజిలీ కథలు గుర్తొచ్చేవి.

సాయంత్రం ఆరున్నరగంటల బండిలో భోజనం తీసుకుని బయల్దేరాను. "కొండాపురం రోడ్" చాలా చిన్నస్టేషన్. ఒగ్గరలో ఊరేమీలేదు. "కొండాపురం" పేర్రోడ్ కాబట్టి దానికాపేరు వచ్చింది. అక్కడుండేది ఇద్దరే. ఒక ఏ. ఎమ్, ఒక ఏ. ఎస్. ఎమ్. నేను ఏ. ఎస్. ఎమ్‌ను కాబట్టి కంపల్సరీగా నైట్‌డ్యూటీస్ చేయాలి. పోర్టర్లు కూడా యిద్దరే. పగలు ఒకరు. రాత్రి ఒకరు. రాత్రి తొమ్మిదిగంటలనుండి ఉదయం తొమ్మిదిగంటల వరకు నాడ్యూటీ అన్నమాట. తొమ్మిదింటికి డ్యూటీలో ఉండే ఎ. ఎమ్. వెళ్ళిపోయాడు. ట్యాబ్ చెక్‌చేసి, కీస్ చెక్‌చేసి ఛార్జి తీసుకున్నాను.

"కొండాపురంరోడ్" బ్రాంచిలైన్లో ఉంది కాబట్టి బండ్లు పెద్దగా ఏమీ ఉండవు. రాత్రి 11 గం.లు ఒకటి, ఒంటిగంటకొకటి ఈ రెండుబండ్లే నాడ్యూటీలో తగుల్తాయి. మిస్టర్ ప్రకాశం పోర్టరు సైదాలనీ. రాత్రి రాజయ్య, అని తెలుసుకున్నాను.

"రాజయ్యా! ......" అని కేకేశాను.

పోర్టర్ వచ్చాడు "క్యా సాబ్..." అంటూ అతని వేష భాషలనుబట్టి అతను సైదా అని తెలుస్తూనే ఉన్నది.

"సైదా! నువ్వింకా ఉన్నావేం? రాజయ్యేడి?" అన్నాను.

"వాడికూతురికి జబ్బుచేసిందట సాబ్! ఈ రాత్రికి నేనే చేస్తాను"

"ఓ! కంటిన్యూ చేయగలవా?" అన్నాను.

"చేస్తాను సాబ్! ఎవరికైనా వస్తుంది కష్టం ఏం చేస్తున్నారు సాబ్!" అన్నాడు

"ఏమీవద్దు. కాస్త మంచినీళ్ళు తెచ్చి పెట్టు" అన్నాను.

నీళ్ళు తెచ్చాక "నేను వెళ్ళి క్యాబిన్‌లో పడుకుంటానని" వెళ్ళి పోయాడు వాడు.

స్టేషన్‌కు కరెంటు దీపాలు లేవు. లోపల హరికేన్ లాంతరు వెలుగుతోంది మినుకు మినుకు మంటూ. బయట వాతావరణం చూడాలనిపించింది. త్రీ సెల్ టార్చ్ లైటు తీసుకుని బయటికి వచ్చేను. చిన్న సైజు ఆ ప్లాట్‌ఫారంపైన ఆ చివర, ఈచివర వెలుగుతున్న కిరసనాయిలు లాంతర్లు, వాటిచుట్టూ ఉన్న వెలుగు తప్పించి మిగతా అంతా చీకటే. దూరంగా సిగ్నల్‌కు పెట్టిన ఎర్రటి లైట్లు వెల్గుతున్నాయి. ఇరవై గజాల దూరంలో క్యాబిన్, దానికివతల ప్యాసింజరు హాలు, ఎదురుగా రైలు పట్టాలు. వాటికవతల అడవి. అడవి మధ్యలో జడలు విరబోసుకుని అక్కడక్కడా పెద్ద చెట్లు. అడవిలో దూరంగా వెల్గుతున్న గుడ్డి వెల్తురును బట్టి అక్కడ పాకలాంటిది ఉండి తీరాలని తీర్మానించుకున్నాను. ప్లాటుఫారం పైన ఒక్క మనిషికూడా లేదు. ఒకరిద్దరు వచ్చినా బండి వచ్చేసమయానికి వస్తారని తెలుసుకున్నాను.


నేను నిల్చున్న దగ్గర చెట్ల నీడపడి చీకటిగా ఉంది. ఇంతలో 'సర్' మని శబ్దం వినిపించింది. వెంటనే టార్చి ఫోకస్ చేశాను నా గుండె గుభేల్ మంది. టార్చి వెల్తుర్లో నిగనిగలాడుతూ నల్లత్రాచు...! అంతే! ఒక్క ఉదుటున ఆఫీసులోకి వచ్చిపడ్డాను.

అంత పెద్ద పామును అంత దగ్గరగా అంతవరకూ చూసి ఉండలేదు. ముఖంమీద ముచ్చెమటలు పోశాయ్. తర్వాత పదిగంటల ప్రాంతంలో బయట ఒకరిద్దరు ప్యాసింజర్లు మాట్లాడుకోవటం వినిపించింది. ఒంటిగంట బండి పోగానే పడకేసి తిరిగి ఐదింటికిలేచాను! ప్రతి బండికీ సైదా వచ్చి గంట కొట్టి, టికెట్స్ కలెక్ట్ చేసి యిచ్చేవాడు మొదటి రోజు అలా గడిచిపోయింది. రోజూ సాయంత్రం ఆరున్నర గంటల బండిలో నంద్యాల నుండి భోజనం తీసుకుని వచ్చి ఉదయం ఏడు గంటల బండిలో నంద్యాల చేరుకోవచ్చు!

మర్నాడు కూడా రాజయ్య రానేలేదు. నాలో సహనం నశించింది. సైదా చేత కబురు పెట్టాను ఒకసారివచ్చి కనపడిపొమ్మని. ఫలితం శూన్యం! ఆరోజుకూడా రాజయ్య రానేలేదు.

మూడవరోజు నేను కొండాపురంరోడ్ చేరుకునేప్పటికే బాగా ముసురుపట్టేసిఉంది ఆకాశం. పౌర్ణమినాటి చంద్రుణ్ణి తమ కబంధ హస్తాలలో బంధించివేశాయి మేఘాలు. అంతా చీకటిగా ఉంది. తొమ్మిదిగంటల ప్రాంతంలో హోరునగాలి, గాలితోపాటు వర్షం మొదలయాయి. పగలంతా ఎండతీవ్రతకు వేడెక్కిన భూమి వర్షం కురవడంలో చల్లబడి 'అదో రకమ'యిన సువాసన వెదజల్లుతోంది బయట వెలిగించిన లాంతరుస్తంభాలు ఆరిపోయాయి. ఆఫీసురూములో వెల్గించిఉన్న లాంతరు, వెలుగును రూమంతటికీ సమానంగా పంచలేకపోతోంది. ఎప్పుడూ ఉన్నమాదిరిగా ఏమో రోజూ వచ్చే ఒకరిద్దరు ప్యాసింజర్లుకూడా లేరు.

పదకొండు గంటల బండి పోగానే క్యాష్ బుక్‌లో లెక్కలువేస్తూ కూర్చున్నాను.



దేవి పిల్సు REGD
వాడండి ముఖ్యంగా అల్పస్రావమున,
క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయినప్పుడు
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21




## 1975-76 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుడు ఏదేని పువ్వు పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి. 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/— లకే **(Rs. 5/- only)** తెల్పబడతాయి.

**"DESTROYER"**

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది. తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది. చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజిఅదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8—00

**UNITED COMMERCIAL CO,**
**(A. M. W. 11/75)**
**Beat No. 32, Flat Door 3884x**
**Ambala Cantt 133001 (N. I.)**

# పరిష్కారం

యల్లు కొట్టడంమూలాన తలుపులు, కిటికీలు వేసే ఉన్నాయి. మినుకు మినుకు మంటున్న ఆ లాంతరువెలుగులో నాపని సాగడం కష్టంగా ఉన్నది. లాంతరుపొగ, గాలిలేని ఆ రూము వాసన 'అదో'లా అన్పించసాగాయి. వీలైనంత త్వరగా 'కొండాపురంరోడ్' నుండి వెళ్ళిపోవాలనుకున్నాను. లుంగీకట్టుకుని, కాళ్ళు పైకెత్తికూర్చుని, నాపనిలో నేను ఉన్నాను. అప్పుడప్పుడూ ఉరుముతున్న మేఘాలశబ్దం, బయటసన్నగా పడుతున్న వర్షపు చినుకుల శబ్దంతప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది ప్రకృతి.

చిన్నగా అడుగుల చప్పుడు విన్పించింది. తలెత్తిచూశాను. నేను వేసినతలుపులు వేసినట్లే ఉన్నాయి. తిరిగి నా పనిలో పడిపోయాను. తర్వాత గాజులసవ్వడి, బకెట్‌లో నీరు ఎవరో వంపుతున్న శబ్దం విన్పించింది సైదావేమో అనుకున్నాను. గట్టిగా 'సైదా!' అని కేకవేశాను. జవాబులేదు. పోనీ ఎవరైనా ప్యాసింజర్లేమో అనుకోవడానికి అది ఎటూకానివేళ. ఆ అడుగులశబ్దం చిన్నగా కిటికీ వద్దకు వచ్చి ఆగిపోయింది.

ఎవరో కిటికీ తెరవడానికి ప్రయత్నిస్తున్నట్లు అర్థమైంది. నా గుండెలు వేగంగా కొట్టుకొంటున్నాయ్. నా చేయి ప్రక్కనేఉన్న టార్చి లైట్‌కు బిగుసుకున్నది. ప్రస్తుతం నా వద్ద ఉన్న ఆయుధం అది ఒక్కటే.

వారగా వేసివున్న తలుపులు 'కిర్రుమ' శబ్దం చేస్తూ చిన్నగా తెరచుకొన్నాయ్. నేను మూసి ఉన్న కిటికీలకేసి, ద్వారం కేసి మార్చి మార్చి చూడసాగాను భయంతో ఊపిరి బిగబట్టి.


ఎవరో కిసుక్కున నవ్వినట్లయింది. ఐదున్నరడుగుల పొడవుగల ఆకారం ద్వారంలో కొచ్చింది. నా గుండె ఒక్క క్షణం ఆగి, తిరిగి పనిచేయడం ప్రారంభించింది. లాంతరు వెలుగులో స్పష్టంగా గుర్తించాను. ఆ ఆకారం యవ్వనంలో ఉన్న స్త్రీ! వేసుకున్న బట్టలు వర్షంలో తడిసి నీళ్ళుకారుతున్నాయ్. నేను ఆమె వైపే చూస్తున్నాను నిలువుగుడ్లతో.

"ఓ! క్రొత్త మాస్టారా!" అంది. మళ్లీ అదే నవ్వు.

నేను సడలిపోతున్న ధైర్యాన్ని కూడదీసుకుని టార్చ్‌ను ముఖానికి ఫోకస్ చేశాను. అంతే! 'కెవ్వు'న కేకపెట్టి ఒక్కసారిగా పరుగు లంకించుకుంది. వెలుగుతున్న టార్చి వెలుతుర్లో వెళ్లిపోతున్న ఆ ఆకారాన్ని స్పష్టంగా గుర్తించాను. ఆమె తెల్లని దుస్తులు ధరించి వుంది. నేను చూసిన నల్లత్రాచును మరిపించే బారెడు జుట్టు గాలిలో ఎగురుతూ కన్పించింది. ఆ ఆకారం కనురెప్పపాటులో అడవిలో దూరి మాయమయింది. ద్వారంలో ఆమె నిల్చున్న మేరకు నీళ్ళు పడి తడిగా ఉన్నది, అర్థంకాని ఆలోచనలతో ఆ రేయి తెల్లవారింది.

(ఇంకా ఉంది)

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



OBM-4494A TEL

**Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna**

*(గత సంచిక తరువాయి)*

# పరిష్కారం

గోగుల రవీంద్రనాథ్

వా:ర్నాడు ఎంత తల బ్రద్దలు కొట్టుకున్నా, నేను చూసిన ఆమె ఎవరో నిర్ణయించుకోలేక పోయాను. ఇక్కడికి వచ్చేముందు నా మిత్రులు చెప్పిన వాక్యాలు స్మృతి పథంలో మెదిలాయ్. వారు చెప్పినట్లు నేను చూసింది దయ్యమా ? ఏమో. ఏమైనా అమాయకత ఉట్టిపడే ఆ కళ్ళు, ఆ ముఖం ఒక రక్తం కోరే రాక్షసివిగా ఊహించలేకపోతున్నాను. నేను చూసిన సంగతి ఎవ్వరికీ చెప్పలేదు. ముఖ్యంగా నా మిత్రులతోటి.

నాల్గవ రోజు రాజయ్య వచ్చాడు, నేను కబురంపకుండానే, తనకు తానుగానే వచ్చాడు. రాలేక పోయినందుకు కారణం వివరిస్తూ, క్షమాపణ చెప్పుకుంటూ. దగ్గరగా మాట్లాడుతున్నప్పుడు అతని నోటినుండి ఉండి ఉండి నాటుసారా కంపు కొడుతోంది. నాకు నచ్చనిది ముఖ్యంగా ఈ త్రాగుడు ఒక్కటే — అందులోనూ డ్యూటీలో ! ఇంకొకసారి చూసి రాజయ్యకు గట్టిగా వార్నింగివ్వాలని నిర్ణయించుకున్నాను.

అంతా అయ్యాక రాజయ్య కాస్త దగ్గరగా వంగి అడిగాడు. "బాబూ ! మీ కెవరైనా అమ్మాయి తారసపడిందా ?" అని. నేను కొంచెం ఆలోచించి, "లేదే! ఏమిటి సంగతి ?" అన్నాను. "జాగర్త బాబూ ! అదిప్పటికి యిద్దర్ని పొట్టన బెట్టుకుంది. పైకి అందంగా కన్పిస్తూ తిరిగే కొరివిదెయ్యం" అన్నాడు.

ఆ రోజు దెయ్యం వస్తుందేమో అని ఎదురు చూశాను. కానీ రాలేదు. ఆ రోజే కాదు రాజయ్య నైట్ డ్యూటీలో ఉన్న నాలుగు రోజులూ ఆ దెయ్యం రానేలేదు. దీనినిబట్టి నే నొకటి నిర్ధారణ చేసుకున్నాను. నేను చూసిన ఆమె నిజంగా దెయ్యం అయిన పక్షంలో రాజయ్య భూతవైద్యుడో, ఏ మంత్రగాడో అయి ఉండాలని.

తర్వాతి వారం నైట్ డ్యూటీ నైదాది. మొదటి రోజు ఆ 'దెయ్యం' కోసం ఎదురు చూశాను. నా అంచనా తప్పలేదు. ఒంటిగంట బండి పోయాక బయట ఎవరో తచ్చాడుతున్న శబ్దం విన్పించింది. ఈసారి ధైర్యం చేసి నేనే బయటకి వెళ్లాను టార్చిలైటుతో. కాస్త దూరంలో ఉన్న పట్టాలమీద నిలబడి ఉన్నది ఆమె. ఆ రోజు నిండు పున్నమి. వెన్నెల వెలుగులో నేను, ఆమె ఎదురెదురుగా...! నన్ను చూసిన ఆనందంలో ఆమె కళ్ళు మెరవటం నేను గమనించాను. నేను ఆమె వైపు రెండడుగులు వేశాను. ఆమె పట్టాలు దాటి అడవిలోకి దారితీసింది. ముందు ఆమె, ఆమె ననుసరించి కొద్ది దూరంలో నేను! అలా ఎంత దూరం వెళ్లామో తెలీదు... ఆమె బాగా అలవాటున్నదానిలా వడివడిగా అడుగులు వేస్తోంది. ఆమెను నా కనుచూపు పరిధి దాటిపోనీయకుండా వెన్నాడాను. ఇంతలో నా కాలిలో ముల్లు దిగింది. ముల్లును చిన్నగా తప్పించి చూసేసరికి ఆమె మాయమయింది.

ఇకపైన ఎటుపోగాలో అంతుబట్టలేదు. నిరాశతో వెనుదిరిగిన నా ముఖానికి చల్లగా, మెత్తగా ఏదో తగిలింది. నా గుండె గొంతుకలోకి వచ్చింది. నేనున్నది సరిగ్గా ఒక పెద్ద మర్రిచెట్టుక్రింద. టార్చిని పైకి ఫోకస్ చేశాను. ఆశ్చర్యం !!! నేనింత సేపూ ఎవరెనైతే వెంటాడానో ఆమె! ఆమె ముఖంలో దైన్యం తాండవిస్తోంది. ఆమె పయ్యెద కుచ స్థానాన్ని వీడి క్రిందకు వ్రేలాడుతోంది. సరిగ్గా నా ముఖానికి తగిలింది అదే. పచ్చని పసిమిమ్మపండు ఛాయ! బిగువైన శరీర వొంపులు కలిగి ఉన్న అందాలరాశి ఆమె. ఆరిపోతున్న ఆశను మానె పోసి వెలిగించినట్లయింది.

"ఏయ్! అమ్మాయ్! క్రిందకు దిగిరా!" అన్నాను.

ఆమె బెదురు చూపులు చూస్తోంది. 'రాన'న్నట్లుగా తల అడ్డంగా ఊపింది.

నేను గాలిలో వ్రేలాడుతున్న పైటను దొరకపుచ్చుకున్నాను.

"రాకపోతే చూడేం చేస్తానో !" అని ఒక్కసారిగా క్రిందకు లాగాను. కొమ్మ పైనుంచి దబ్బున క్రింద పడింది. ముందే ఊహించిన నేను ఆమెను పట్టుకున్నాను దెబ్బ తగలకుండా.

నా చేతుల్లో ఓ స్త్రీ శరీరం — మెత్తగా, వెచ్చగా. అంతవరకూ స్త్రీ స్పర్శ ఎరుగని నాకు నరాలు పొంగాయి. ఉద్వేగంతో ఆమెని చుంబించాను. ఒక నిమిషం. ఆమె ముఖాన అయిష్టత, అసహ్యం కొట్టొచ్చినట్లు కనబడ్డాయి వెన్నెల వెలుగులో. నన్ను విసురుగా విదిలించి దూరంగా వెళ్లి నిలబడింది ఇటు తిరిగి.

"ఏమిటేది ?" అన్నది. ఆమె కోపాన్ని దిగమ్రింగుతున్నట్టు పసిగట్టాను. నిజానికి ఆవేశంతో అలా ప్రవర్తించానేగానీ నేను చేసిన పని ఎంత తప్పో తెలిసివచ్చింది. దగ్గరగా వెళ్లి.

"నీ పేరు..." అన్నాను. బదులు పలుకలేదు.

"పేరు చెప్పడమే పెద్ద తప్పుగా కన్పించే నీకు... నేను చేసిన పని ఎంతో పెద్ద తప్పుగా అన్పించడంలో ఆశ్చర్యం లేదు. కోపం మాని, నీ పేరేమిటో చెప్పమ్మాయ్ !" అన్నాను.

"మాయ" అంది వీణ మీటినట్లుగా. .

"మాయా ! ఆవేశం నన్ను వివేకహీనుడ్ని చేసింది. నన్ను క్షమించు..."

"క్షమించగల్గే అర్హత నాకు లేదు."

"చిత్రంగా మాట్లాడుతున్నావే..."

"నిజం మాట్లాడుతున్నాను. స్త్రీకి మానం ప్రాణంతో సమానం. అది పోగొట్టుకున్న నేను జీవచ్ఛవాన్ని. నా చరిత్ర వింటే మీరే నన్ను అసహ్యించుకుంటారు."

"నిజాన్ని నిర్భయంగా చెప్పగల్గుతున్న నిన్ను చూస్తే అసహ్యం స్థానే ప్రేమ జనిస్తోంది."


"వద్దు... ప్రేమ సంగతి మరి ఎత్తద్దు... ఒకసారి మోసపోయాను."

"కానీ నేను మోసగాడ్ని కాదు మాయా !"

"మీరు కాకపోవచ్చు. కానీ మగవాడ్ని నేను నమ్మి జీవించలేను."

"మరి నా కోసం ఎందుకు వచ్చావ్ ?"

"మీ కోసమా ? నేనా..." అని నవ్వింది.



"మరి... నువ్వే దయ్యమని..." అన్నాను ఆర్ద్రోక్తిగా.

"అని రాజయ్య చెప్పాడా..."

"రాజయ్య చెప్తే నేను నమ్మలేదనుకో... కానీ నీ ప్రవర్తన అలాగే ఉంది మరి. ఈ అర్ధరాత్రి షికార్లు..."

"ఆపండి... చూడండీ..."

"నా పేరు రాజా"

"రాజాగారూ... నేను మీ కోసం రాలేదు. దయ్యంలా నటించి మిమ్మల్ని భయపెట్టాలనీ కాదు. రేయనకా పగలనకా ఎదురు చూస్తున్న అర్థం లేని, వ్యర్థమైన నిరీక్షణ..."

"నిరీక్షణా? ఎవరికోసం...?"

"వారికోసం..." అంది.

మాయ తన కథనంతా పూస గ్రుచ్చినట్టు చెప్పింది. మాయ రాజయ్య కూతురు. మాయను అల్లారుముద్దుగా పెంచాడు రాజయ్య. అంతకు ముందు క్రొత్తగా వచ్చిన ఎ. ఎస్. ఎమ్. కు మాయను ఎలాగా చూపించి వల్లో వేసుకోవాలనుకున్నాడు రాజయ్య. రాజయ్య ప్రోద్బలంతో ఆ మాస్టరును పిచ్చిగా నమ్మి అతనికి తన సర్వస్వం ధారపోసింది. కానీ ఆ వెళ్లినవాడు ఘటికుడు. మాయను పెళ్లి పేరుతో వాడుకుని పరారయాడు. అదీగాక అతనప్పటికే పెళ్లయినవాడు. అప్పటినుంచీ అతను తనకోసం వస్తాడనే వెర్రి భ్రమతో ఎదురు చూస్తోంది మాయ.

అంతా చెప్పిన తర్వాత మాయ తన రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

రెండు చేతులూ విడదీసి మాయను అక్కున చేర్చుకుని ఓదార్చాను. ఏడుస్తూన్న మాయను చూస్తూంటే ఆమె మీద జాలి, దయ కలుగుతున్నాయి. మాయ చెప్పినట్లు ఆమె మీద అసహ్యం కలగడం మాని ప్రేమ పుట్టిందంటే ఏమనుకోవాలి? మాయ కోసం ఏదో చేయాలి. మాయ జీవితంలో వచ్చిన మచ్చను తొలగించాలి... అవును తొలగించాలి. అది తన కొక్కడికే చేతనవును. ఎంతో ఆలోచించిన మీదట ఓ నిర్ణయానికి వచ్చాను.

"మాయా! నేను నిన్ను ఆదరిస్తాను. నీ కిష్టమైతే పెళ్లి చేసుకుంటాను." మాయ తల పైకెత్తి నన్ను చూసి పిచ్చిగా నవ్వింది.

"వెర్రి కుదిరింది, రోకలి తలకు చుట్టమన్నాడట మీలాటివాడెవరో. నాకథసాంతంవినికూడా" అంది.

"నీ కథ విన్నది రెండు ఓదార్పు మాటలు చెప్పి పంపడానికి కాదు మాయా. నేను చెప్పేది నిజం — నన్ను నమ్ము."

"ఆ అదృష్టం మీరు ప్రసాదిస్తానన్నా అందుకునే అర్హత నాకు లేదు. నేను చరిత్రహీనను."


"శీలం మగవాడికి, స్త్రీకి ఒకటే. నేనేమీ నీవనుకుంటున్నట్లు "సతీవ్రత"ను కానులే" అన్నాను. ఈ విషయంలో అబద్ధం ఆడాల్సివచ్చింది. కాని తప్పదు లేకపోతే మాయ నాకు దక్కదు.

ఈ మాట విన్న మాయ కళ్ళు మిలమిల మెరిశాయి. నమ్మలేనట్లు ఏదో క్రొత్త నిజం తెలుసుకున్నట్లు ఉన్నాయి ఆమె చూపులు.

మాయ చేతిని నా చేతిలోకి తీసుకున్నాను.



## యువతరం



ఎస్. ఈశ్వర్‌కి 1975 మేలో జరిగిన ఇంటర్ మీడియెట్ పరీక్షలలో విజయవాడ మొత్తంమీద ఫస్టు మార్కు వచ్చింది. 750 మార్కులకి 591 మార్కులుతెచ్చుకున్నాడు. ఇప్పుడు వరంగల్‌లో బి. టెక్ కోర్సు చదువుకుంటున్నాడు. నవలలు చదవటం హాబీ. కష్టపడి చదివి గొప్ప ఇంజనీరై తన తండ్రిగారి మనోవాంఛ నెరవేర్చాలన్నదే అతని ఉద్దేశం. సంజీవ కుమార్ అంటే ఇష్టం. ముకేష్ పాటలంటే చెవి కోసుకుంటాడు — బెంగళూరులోను, మద్రాసులోను వున్నాడు చాలా కాలం, కాని విజయవాడంత మరే వూరు తనకి నచ్చలేదన్నాడు. బుద్ధిమంతుడు. చదువుకన్నా ముఖ్యం మరొకటి లేదనుకునే యీ విద్యార్థికి మంచి భవిష్యత్ వుంటుంది. [వీరాజీ]

మాయ చేతిలోని వణకు స్పష్టంగా నాకు తెలుస్తోంది.

"మాయా! గత చరిత్ర మన ప్రేమకు ప్రతిబంధకా లనుకుంటే దాన్ని కలలో కూడా తలవకు. భగవంతుని సాక్షిగా ఈ రోజు నుండీ మనమిద్దరం ఒక్కటి..."

నేనన్న మాటలు ఏదో శక్తి నా నోటినుండి పలికించింది.

మొదటి రోజు పరిచయం అలా మొదలయింది.

రాజయ్య డ్యూటీలో ఉన్న రోజు మాకు అమావాస్య.

మూడు అమావాస్యలు గిర్రున తిరిగిపోయాయి.

ఈ మూడు నెలల కాలంలో కొండాపురం రోడ్ చుట్టుప్రక్కల మేము విహరించని ప్రదేశం లేదు. కొండ నానుకుని పారే సెలయేటి గలగలలలో మా ప్రేమ సంగీతం వినబడుతుంది. అడవిలో నివసించే ప్రతి కోయిలా మా ప్రేమనే పాటలుగా పాడుతుంది. ఏ చెట్టునడిగినా ఏ పుట్టనడిగినా మా ప్రేమ కలాపాలే వర్ణిస్తాయి. ఏ రోజు కూడా మాయ తనను వివాహం చేసుకొమ్మని నన్నడగలేదు. ఒక రోజు మాయ ముభావంగా అగుపించింది. మా విహారంలో విచారం ఎన్నడూ తొంగిచూడలేదు. 'కారణ మేమిట'ని అడిగాను. విరక్తిగా నవ్వింది మాయ.

"మన ఎడబాటు దగ్గర పడిందనుకుంటాను."

"పిచ్చిగా మాట్లాడకు మాయా! నీకు మొదటిలోనే చెప్పాను. మనల్ని ఆ దేవుడు కూడా వేరు చేయలేడని."

"అప్పుడు మీరూ — నేనూ. ఇప్పుడు మన మధ్యకు మూడో ప్రాణి రాబోతోంది."

"అంటే..."

"పుట్టే బిడ్డను మీరు మీ బిడ్డగా అంగీకరిస్తారో లేదోగానీ నేను మాత్రం తల్లిని కాబోతున్నాను..."

## పరిష్కారం

ఇంత మంచి వార్తనందించిన మాయ నెలా అభినందించాలో తెలియలేదు. దగ్గరగా తీసికొని ముద్దులతో ముఖమంతా తడిపేశాను.

"నా మాయా! ఈ మాత్రానికా ఇంత భయపడుతున్నావ్?" అన్నాను.

"ఒకసారి భంగపడ్డదానికి భయం వెన్నులో కాపుర ముంటుంది" అంది. ఒక నిమిషమాగి క్రిందకు జారిపోయి నా కాళ్ళను గట్టిగా వాటేసుకుని భోరుమని ఏడ్చేసింది "నన్ను అన్యాయం చేయకండీ" అంటూ.

ఏం చెప్పాలో నాకు తోచలేదు. నిజానికి అంత వరకూ మాయను మోసం చేయాలనే ఆలోచనే నాకు కలుగలేదు. లాలనగా పైకి లేవనెత్తాను.

"మాయా! ఎలా చెబితే నీకు నమ్మకం కల్గుతుందో నాకు అర్థం కావటం లేదు. చట్టప్రకారం వివాహం జరుగకున్నా మనం భార్యాభర్తలం. నీకింకా అనుమానంగా ఉంటే నేను మా పెద్దల నొప్పించి నిన్ను నాదానిగా చేసుకుంటాను. ఒప్పుకోకపోతే నొప్పించైనా సరే పెళ్లి చేసుకుంటాను. అధైర్యపడకు."

మర్నాడు రాజయ్య వచ్చాడు. బాగా త్రాగి ఉన్నాడు. కళ్ళు చింతనిప్పుల్లా ఎర్రగా ఉన్నాయ్. మాసిన గడ్డంతో భయంకరంగా ఉన్నాడు.

"మాయ సంగతి..." అన్నాడు నసుగుతూ.

"ఏ మాయ...?" అన్నాను తెలీనట్లే.

గతుక్కుమన్నా డొక్కసారి. తర్వాత ఎక్కడలేని ఆవేశంతో చిందులు వేయసాగాడు.

"పిచ్చిగా అరవకు రాజయ్యా! నీమీద ఏక్షన్ తీసుకోవాల్సి వస్తుంది" అన్నాను నవ్వాపుకుంటూ.

రాజయ్య కాళ్ళ బేరానికి వచ్చాడు. అంతకు ముందు మాయ చెప్పిన కథే చెప్పి భోరుమని నా చేతులు పట్టుకున్నాడు.

"మరి ఆ అమ్మాయి కొరివిదెయ్యమని చెప్పావు...?"

"ఏం జెయ్యనుబాబూ! ఒకసారి నా అలితెలివి నా కూతురి భవిష్యత్తునే కాల్చి బూడిద జేసింది. రెండోసారికూడా మోసపోడం ఇష్టంలేక..."

"తండ్రిగా నువ్వు నిర్వర్తించిన బాధ్యత, నీ కూతురి కోసం నువ్వాడిన నాటకం పెద్ద తప్పులు క్రింద రావులే రాజయ్యా! మాయను తప్పకుండా పెళ్లి చేసుకుంటాను. నువ్వు నిశ్చింతగా ఉండు..."

నేను శెలవు పెట్టి ఆ రాత్రే ఇంటికి ప్రయాణ మయ్యాను. అదే మా ఆఖరి కలయిక. బేలగా వాడిపోయిన ముఖంతో, విరక్తి నిండిన చూపులు చూస్తున్న మాయ ముఖం నా కిప్పటికీ గుర్తే.

"వెళ్తున్నాను మాయా! మనకోసం వెళ్తున్నాను" అన్నాను.

"మీరు మళ్లీ వస్తారో రారోగానీ ఆశలారిపోయిన ఈ కళ్ళు మాత్రం మీ ఆకారం కోసం ఎదురు చూస్తుంటాయని మరచిపోకండి" శెలవు తీసికొని వెనుతిరిగిన నన్ను మాయ కేకేసింది.

"ఏమండీ! నన్ను వివాహం చేసుకొమ్మని నేనేనాడూ మిమ్మల్ని ప్రాధేయ పడలేదు. మీరు ఈ వివాహాన్ని తప్పించుకునే ప్రయత్నంలో నాకు దూరం కాకండి." అంతవరకూ ఆపుకున్న దుఃఖం కట్టలు

తెంచుకుని ప్రవహించింది. ఓదార్చడానికి దగ్గర తీసుకున్న నా హృదయంలో గుప్పెట్టలా ఒరిగిపోయింది.

మాయ నన్నెందుకు నమ్మలేకపోయిందో నాకర్థం కాదిప్పటికీ.

* * *

ఇంట్లో అడుగుపెట్టిన నాకు తల తిరిగి పోయింది. చెల్లెలు తక్కువకులంవాడిని ప్రేమించి పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయింది. అది తెలిసిన అమ్మ నూతిలో దూకింది. భార్యావియోగం భరించలేని నాన్నగారు పక్షవాతం వచ్చి మంచంలో పడ్డారు. పార్వతీపరమేశ్వరుల వంటి తల్లిదండ్రులతో కళకళలాడుతున్న ఇల్లు చిన్నబోయింది.

చిన్నగీత ప్రక్కన పెద్దగీత. నాకు సంభవించిన కష్టాలముందు మాయకు ఏర్పడబోయే కష్టాలను గురించి ఆలోచించే అవకాశమే రాలేదు నాకు. ఇంట్లో ఏర్పడ్డ కష్టాన్ని ప్రక్కకునెట్టి నా సుఖాన్ని గురించి మాటల్లోకూడా వెలిబుచ్చలేక పోయాను. కానీ నాకు తెలుసు. మాయ నాకోసం ఎదురుచూస్తూంటుందని. మూడు నెలల లాంగ్ లీవు తర్వాత నంద్యాల బయల్దేరాను. "కొండాపురం రోడ్" నా ప్లేస్‌లో వేరేవారి నేశారని తెల్సింది. సెలవుచూసుకుని ఒకరోజు "కొండాపురం రోడ్" బయల్దేరాను, మాయను కలుసుకోవాలనే కొండంత ఆశతో. మాయ ఒళ్ళో తలదూర్చుకుని నా కష్టాలు కన్నీళ్ళరూపంలో దించుకోవాలనే ఉత్సాహంతో. ఆకులు రాలిపోయిన చెట్లు, ఎండ వేడిమికి మాడిపోయిన పంటపొలాలు, సెగలుగక్కే పర్వతాలు నాకో అనుమానాన్ని కలుగజేశాయ్. అలా జరక్కూడదనుకుంటూనే వెళ్ళాను. చివరికి నా అనుమానమే నిజమయింది. రాజయ్యను వాల్తేరు ప్రక్క స్టేషనుకు ట్రాన్సుఫర్ చేశారని తెలిసింది. దువ్వాడ ప్రయాణమయేంతలో నాన్నగారు పోయారని టెలిగ్రాం!

ప్రపంచంలో నా అంత దురదృష్టవంతుడు ఉండడనుకున్నాను. కష్టసుఖాలు వెలుగునీడలంటారు. కానీ ఇది జరిగిన తర్వాత నా విషయంలో వెలుగు చొరడానికి వీలులేకుండా చేసింది విధి. విధితో పోరాడి గెలువలేకపోయాను. ఇందులో నా అశక్తతేగానీ మాయను మోసంచేయాలనే ఆలోచనే లేదు. అమ్మా నాన్నల వియోగం ఒక ప్రక్క, మాయను మోసంచేశాననే బాధ ఒక ప్రక్క! సంవత్సరంపాటు నాలో నేను పడ్డ మనోవేదన ఆ భగవంతుడికే తెలియాలి.

ఇది జరిగిన సంవత్సరానికి మామయ్య కూతురు లలితతో వివాహం జరిగింది. అమ్మా నాన్న పోయాక మామయ్య నాకు చేసిన ఉపకారానికి నేను చేయగల్గిన సహాయం అదొక్కటే. తర్వాత డిపార్టుమెంటల్ ఎక్జామ్స్ వ్రాసి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్నయ్యాను. నంద్యాల నుండి విజయవాడ, విజయవాడ నుండి వరంగల్, వరంగల్ నుండి నెల్లూరు. క్రమంగా నాకు యిద్దరు పిల్లలు కలిగారు. పూర్తిగా కాకున్నా మాయను కొంతవరకు మర్చిపోగల్గాను. అంతే! అప్పటినుండి యిప్పటివరకూ రాజయ్యగానీ, రాజయ్య ఆచూకీగానీ నాకు తెలియలేదు. తెలుసుకోడానికి ప్రయత్నించలేదుకూడా. ఇందులో కొంత నా స్వార్థం ఉందన్నా ఆశ్చర్యంలేదు.

పాప, బాబు దెబ్బలాడుకుంటుంటే ఇహలోకంలోకి వచ్చిపడ్డాను. వాళ్ళను సముదాయించి పంపేశాను. రేపు నేను రాజయ్యకు ఏం జవాబు చెప్పాలి? రాజయ్య ఈ వూళ్ళో వున్నాడు. మాయకూడా అతనితో వుండేవుంటుంది. మాయ ... ఏమైనా యింక మాయను మోసంచేయడం నావల్లకాదు. ఎంతో ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను. నా నిర్ణయం సముచితమేనన్పించింది. కానీ దాని మూలంగా నిశ్చలంగా వున్న యింటిలో తుఫాను రేగవచ్చు.

మర్నాడు ఛార్జి తీసుకున్నాను. అరగంట తర్వాత క్లార్క్ జాకబ్‌చేత రాజయ్యను పిలిపించాను. నా గుండెల్లో దడ మాత్రం యింకా అలాగే వుంది.

చేతులు కట్టుకుని ఎదురుగా నిలబడ్డాడు రాజయ్య. ఎలా ప్రారంభించాలో తెలీలేదు.

"నేనెవరో గుర్తున్నానా రాజయ్యా ?" గుర్తున్నట్లుగా తల వూపాడు.

"మాయ ఎలావుంది రాజయ్యా ?" అన్నాను స్వరం తగ్గించి.

"మీకింకా మాయ గుర్తుందా బాబుగారూ?" అన్నాడు రాజయ్య.

వీపున కొరడాతో చరిచినట్టయింది. అంటే మాయను నేను కావాలని మోసంచేసినట్లు మాట్లాడ్తున్నాడు. కన్నకూతురికి జరిగిన అన్యాయం ఆ తండ్రిచేత అలా అన్పించడంలో ఆశ్చర్యంలేదు.

**బాలాఖానితో పక్కదారింపని పాదు వేయకండి! అదే క్రమశిక్షణ**

"రాజయ్యా! నువ్వెలా అనుకున్నా మాయ నా ప్రాణం!" అన్నాను.

"ఈ కల్లబొల్లి కబుర్లకేంలే" అన్నట్లు నవ్వాడు విరక్తిగా.

"నిజంగా మాయ మీకు గుర్తుంటే మా యింటికోసారి దయచేయండి."

"తప్పకుండా! ఇక మాయను విడిచి నేను బ్రతకలేను రాజయ్యా! రేపే వస్తాను" అన్నాను.

కన్నీరింకిపోయిన రాజయ్య కళ్ళల్లో ఆనందం చిప్పిల్లింది. "రేపు నేనే వచ్చి తీసుకెళ్తాను బాబూ!" అన్నాడు.

ఆ రాత్రి నాకు నిద్రలేదు. ఏమిటి పరిష్కారం? ఈసారి మాత్రం మాయను అన్యాయం చేయదల్చుకోలేదు. అలాగని మాయను యింటికి తీసుకువస్తే ... మరి లలిత? లలిత వూరుకుంటుందా? లలిత నా భార్య. నాభార్య నామాట వింటుంది. కానీ లలిత తన భర్తను యింకొకరికి భాగం పంచగలదా? ఏమైనా లలిత ఆడది. అసూయ ముందు, ఆడది తర్వాత పుట్టిందంటారు. తన భర్త పరాయి స్త్రీ వంక కన్నెత్తి చూస్తేనే సహించలేని ఆడది తన భర్త వేరే స్త్రీని సవతిగా తీసుకువస్తానంటే ఊరుకుంటుందా? లలిత సంగతలా ఉంచితే మరి లోకం...?

* * *

మర్నాడు రాజయ్య, నేను కలిసి బయల్దేరాం. దారిలో మేమిద్దరమూ మాట్లాడుకోలేదు. రైల్వే క్వార్టర్సులోని చివరి యిల్లు రాజయ్యది. నన్ను బయట నిలబెట్టి "మాయా!" అని కేకేశాడు.

నేను ఊపిరి బిగబట్టాను. పదేళ్ల తర్వాత చూడబోతున్నాను మాయను. దూషణ తిరస్కారాల వంటివి ఎదురౌతాయేమోనని చూస్తున్నాను.

ఇంతలో పదేళ్ళమ్మాయి చెంగున వచ్చింది ఇంట్లోంచి. బహుశా వంటచేస్తూ వుండివుండాలి. వంటినిండా మసి పూసుకుని వుంది. వస్తూనే రాజయ్య చేతుల్లో వాలిపోయింది. "మాయా! ఎవరొచ్చారో చూడు" అన్నాడు రాజయ్య.

ఆశ్చర్యం! ఆ పిల్ల కళ్ళు, ముక్కూ అంతా మాయే. మాయ నోట్లోంచి ఊడిపడ్డట్టుంది. పైగా పేరుగూడా! "రాజయ్యా! యీ అమ్మాయి.."

"పాపా! అమ్మను చూపించమ్మా!" అన్నాడు రాజయ్య.

ఆ పిల్ల నాచేయి అందుకుని మౌనంగా లోపలికి దారితీసింది. లోపలికి వెళ్ళిన నేను దిగ్భ్రాంతుణ్నయ్యాను. మెడనిండా పూలదండతో మోమున చిందే చిరునవ్వుతో ఎదురుగోడకు వ్రేలాడుతున్న ఫోటోలో మాయ!

"నో..నో...ఇట్సింపాసిబుల్" గట్టిగాఅరిచాను.

నా ఎదురుగా గుడ్డ నోట్లో కుక్కుకుంటూ రాజయ్య. నవ్వులు నోటితో చిందిస్తూ మాయ. ఆ తండ్రీ కూతుళ్ళకు నేను చేసిన అన్యాయంతీరనిది.

"ఎలా జరిగింది రాజయ్యా ?"

"నెలలు నిండాక విశాఖపట్నం ఆసుపత్రిలో చేర్చాను. కాన్పు కష్టమయి..." యిక వినలేక పోయాను.

నా సుఖంకోసం ఈ లోకంలో కళ్ళుతెరిచిన మాయ నా పాపపుమూట నా కందించడంకోసం కళ్ళుమూసింది. నా సమస్యకు పరిష్కారం దొరకక బుర్ర బద్దలుకొట్టుకున్నాను. "కానీ మాయా! నేను కోరుకున్న పరిష్కారం నీ అంతంకాదు మాయా!" నాలో నేను కుమిలి కుమిలి ఏడ్చాను.

చనిపోయిన మాయ నా మొదటి భార్య. ఎదురుగా వున్న మాయ నా మొదటి సంతానం. రెండు చేతులూ చాపి ఆ పిల్లను దగ్గరికి పిలిచాను. భయపడుతూ మూలకు ఒదిగి నిల్చుంది మాయ. అవే కళ్ళు! అవే బెదురుచూపులు! భగవాన్! తప్పుచేసిన వాళ్ళకు శిక్ష వేరే లోకంలో విధిస్తారంటారు. నాకీ జన్మలోనే విధించావా!

"మాయా! దగ్గరికి రామ్మా నేను మీ నాన్నను..." అన్నాను.

ఎంత పిల్చినా మాయ రాలేదు.

"రాజయ్యా! మాయ నా కూతురు. నా అంతస్తుకు తగ్గట్టే పెరగాలి. చదివించు. ఎంత ఖర్చయినాసరే నేను భరిస్తాను. ఈ సహాయం ఊరికే చేస్తున్నాననుకోకు. అది నా ధర్మం. మాయ నాపై అజ్ఞాతంగా పెట్టిన బాధ్యత" అని బయటికి నడిచాను.

బ్రతికివుండగా మాయకు ఏ సహాయమూ చేయలేకపోయాను. చనిపోయిన మాయ ఆత్మ శాంతికి నేను చేయగల్గిన సహాయం యిదొక్కటేనని పించింది. నా నిర్ణయం సముచితమేనా? ఏమో! మీరే చెప్పాలి. (అయిపోయింది)